# Shri V. Muraleedharan, Minister of State for External Affairs, to participate in the Sixth Ministerial Consultations of Abu Dhabi Dialogue in Dubai (October 26-27, 2021)

October 25, 2021

## దుబాయ్‌లో జరిగే అబుధాబి చర్చలకు సంబంధించి ఆరవ మంత్రుల సంప్రదింపుల్లో పాల్గొననున్న విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ (అక్టోబర్ 26-27, 2021)

అక్టోబర్ 25, 2021

దుబాయ్‌లో 2021 అక్టోబర్ 26 నుంచి 27 వరకు జరగనున్న అబుధాబి చర్చల (ఏడీడీ)కు సంబంధించి ఆరవ మంత్రుల సంప్రదింపుల్లో పాల్గొననున్న భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీ వి. మురళీధరన్ నేతృత్వం వహించనున్నారు. ఏడీడీ అనేది కార్మికుల స్వదేశం అలాగే గమ్య స్థానాలకు సంబంధించి ఆసియా దేశాల మధ్య ప్రాంతీయ, స్వచ్ఛంద మరియు నాన్-బైండింగ్ సంప్రదింపుల ప్రక్రియ. కాంట్రాక్టు కార్మికుల రవాణా, నైపుణ్యాలకు సంబంధించి అత్యుత్తమ అనుభవాలను ఒకరికొకరు పంచుకోవడంపై ప్రాంతీయ సహకారాన్ని అందించేందుకు ఒక వేదికగా ఇది సేవలు అందిస్తోంది.

ఈ పర్యటన సందర్భంగా, ఇతర మంత్రులతో ఎంఓఎస్ ద్వైపాక్షిక సమావేశాలు జరపనున్నారు. దుబాయ్ ఎక్స్‌పో 2020ని కూడా ఎంఓఎస్ సందర్శిస్తారు.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.